క్లుప్తంగా

బీఆర్‌ఎస్ మహిళా మండల అధ్యక్షురాలిగా శ్రీదేవి



నల్లబెల్లి: బీఆర్‌ఎస్ మహిళా మండల అధ్యక్షురాలిగా మండలంలోని నాగరాజుపల్లి సర్పంచ్ గోనె శ్రీదేవిని నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం మహిళలు నడుం బిగించాలని కోరారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ఖానాపురం: మండలంలోని అశోక్‌నగర్‌లో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కోదండ రామాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు ఇతర ముఖ్య ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం పూజలు చేశారు. అనంతరం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ ప్రకాశ్‌రావు, వల్లెపు శ్రీనివాస్, సర్పంచ్ కవితారవి, తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలి

చెన్నారావుపేట: యువత రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలని బీఆర్‌ఎస్ మండల యూత్ ఇన్‌చార్జ్ కంది కృష్ణచైతన్య రెడ్డి అన్నారు. శుక్రవారం చెరువుకొమ్ముతండాలో యూత్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బద్దునాయక్, ఎంపీటీసీ ధారావత్ శ్రీను కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం



రాయపర్తి: పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని వర్గాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అభ్యర్థిగా వస్తున్నానని ప్రజలు ఆశీర్వదించాలని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో గెలిపించాలని కోరుతూ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, పూసల శ్రీమాన్, కుందూరు భీష్మారెడ్డి, కన్నె కంటి కృష్ణారెడ్డి, గడ్డం నరేందర్, నూనె అనిల్, శ్రావణ్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే గెలిపిస్తుంది



వర్ధన్నపేట : నియోజకవర్గంలో గత ప్రభుత్వాలు చేయలేని సంక్షేమ, అభివృద్ధి పనులు తొమ్మిదేళ్లలో అమలు చేసిన అరూరి రమేష్‌ను తిరిగి మూడోసారి భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ జెడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 7వ డివిజన్‌లో అరూరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు పిన్నింటి వెంకటేశ్వర్‌రావు, ఎలికట్టె యాకయ్య, ఆలకుంట సుధాకర్, బొంత కాంతం, బొంత సోమయ్య, సదానందం, యాకాంబ్రం, ముత్యాలు పాల్గొన్నారు.

ఫిర్యాదు

పర్వతగిరి: మండలంలోని దౌలత్‌నగర్ బీఆర్‌ఎస్ నాయకులపై ఇతర పార్టీల నాయకులు గ్రామ పార్టీ ఇన్‌చార్జ్ పేరుతో సోషల్ మీడియాలో శుక్రవారం జరిగే సమావేశానికి రూ.250 ఇస్తామని గురువారం పోస్టు చేశారు. దీంతో దౌలత్‌నగర్‌కు చెందిన ఇతర పార్టీల నాయకులు సోషల్ మీడియాకు సంబంధించిన స్క్రీన్ షాట్స్, గ్రూప్ అడ్మిన్ స్క్రీన్ షాట్, ఇన్‌చార్జ్ ఫొటోతో కూడిన పోస్టింగ్‌ను వర్ధన్నపేట ఎలక్షన్ స్పెషల్ స్క్వాడ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఎన్నికల అధికారులు విచారణ జరిపి కేసు నిమిత్తం పర్వతగిరి పోలీసులకు ఆధారాలు అందజేసినట్లు ఎన్నికల స్పెషల్ స్క్వాడ్ అధికారి సురేష్ తెలిపారు. ఈ విషయమై ఎస్సైని వివరణ కోరగా కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

పథకాలను ప్రజలకు వివరించాలి

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు



సంగెం : కాపులకనిపర్తిలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

సంగెం: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఇంటింటికి వివరించి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, వరంగల్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని గవిచర్ల, లోహిత, ఆశాలపల్లి, కాపులకనిపర్తి, గుంటూరుపల్లి, ఎల్గూర్‌రంగంపేట, వెంకటాపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి లక్ష మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, నాయకులు మల్లయ్య, వీరాచారి, మన్సూర్ అలీ, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మరో మారు గెలిపించుకోవడానికి విలీన గ్రామాల్లోని బీఆర్‌ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి శివ, ఎన్నికల ఇన్‌చార్జ్ చింతం సదానందం అన్నారు. శుక్రవారం 16వ డివిజన్ కీర్తినగర్, గరీబ్‌నగర్‌లలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీల కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, డివిజన్ అధ్యక్షులు పోగుల సంజీవ, 15వ డివిజన్ అధ్యక్షుడు కంది శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేష్, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కొమ్ముల కిషోర్, రాజశేఖర్, నర్సింహ పాల్గొన్నారు.



గీసుకొండ : మాట్లాడుతున్న సుంకరి శివ

నర్సంపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని, రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో బీఆర్‌ఎస్‌ను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. మండలంలోని నర్సింగాపురం, ఇటుకాలపల్లి, ఆకులతండా, ఇప్పల్‌తండాల గ్రామాల్లో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. పేదల సంక్షేమ కోసం అనుక్షణం కృషి చేసిన పార్టీ బీఆర్‌ఎస్ అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోతె పద్మనాభరెడ్డి, కుమారస్వామి, సుదర్శన్, సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ వీరన్న పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన పెద్ది



నర్సంపేట : ప్రచారం నిర్వహిస్తున్న నేతలు



నల్లబెల్లి : మాట్లాడుతున్న రాజ్‌కుమార్

నల్లబెల్లి: నర్సంపేట నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఎన్నికల్లో అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ కన్వీనర్ శానబోయినన రాజ్‌కుమార్ కోరారు. మండలంలోని రుద్రగూడెంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పెద్ది గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు ద్యాగల రాజేష్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, నాయకులు శివాజీ, విజేందర్, అఖిల్, వినోత్, అయ్యప్ప, శ్రీకాంత్, కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డికి యువత, రైతులు అండగా నిలవాలని ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ అన్నారు. మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మూడుచెక్కలపల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన లకావత్‌సూర్య, ఆంగోత్ వెంకన్న, గుగులోత్ బాలాజీలతో పాటు పలువురు ప్రవీణ్ గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు విడియాల ప్రభాకర్ రావు, సర్పంచ్ పూల్ సింగ్, ఎంపీటీసీ సపావట్ దేవ్‌సింగ్ మంజీలాల్ పాల్గొన్నారు.

నర్సంపేట: నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమలసదానందం, వార్డు ఇన్‌చార్జ్ గోనె యువరాజ్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కొల్లాపురం రాజేష్, యూత్ అధ్యక్షుడు కుసుంబ నిరంజన్, ఎండీ.జమలుద్దీన్, పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ.అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

దళితులు బీఆర్‌ఎస్ పక్షాన ఉండాలి

చెన్నారావుపేట: దళితులందరూ బీఆర్‌ఎస్ పక్షాన ఉండాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ కల్లెపెల్లి సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగగిరిలో దళిత కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరిగిందన్నారు. మరో మారు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు డేవిడ్, నర్సింగరావు, టేకుల స్వామి, నమిండ్ల సురేష్, బర్ల ప్రవీణ్, యాకయ్య, సర్పంచ్ మాదారపు భాస్కర్, వివిధ కులాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నర్సంపేట : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాధవరెడ్డి

నర్సంపేట: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని మాధన్నపేట నుంచి 19 కుటుంబాలు మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అలాగే నల్లబెల్లి మండలం శనిగరం నుంచి బీఆర్‌ఎస్, బీజేపీలకు చెందిన సుమారు 20 కుటుంబాలు, రుద్రగూడెంకు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి దొంతి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేగంగా దూసుకెళ్తున్న కాంగ్రెస్

దుగ్గొండి: తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ వేగంగా దూసుకెళ్తుందని మాజీ ఎమ్మెల్యే, నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని నాచినపల్లికి చెందిన బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు మట్ట రాజు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు కిరణ్‌రెడ్డి, నర్సింగరావు, సర్పంచ్ మమతరాజు, పాల్గొన్నారు.

చెన్నారావుపేట: తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లాయిగూడెం శివారు మాధవనగర్‌కాలనీ, చెరువుకొమ్ముతండా, రావుజ్యాతండా, గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్‌లు సిద్దెన రమేష్, రమేష్, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, మంద యాకయ్య, పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని పెద్దకొర్పోలు దళిత కాలనీవాసులు, వెంకట్ తండాకు చెందిన పలువురు గిరిజనులు శుక్రవారం బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

సంగెం: మండలంలోని మొండ్రాయికి చెందిన గీత కార్మికుడు నారగోని వీరస్వామి ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారి కిందపడ్డాడు. శుక్రవారం వృత్తిలో భాగంగా కల్లు తీయడానికి తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకుజారి కింద పడడంతో వీరస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో ఎంజీఎంకు తరలించినట్లు 108 సిబ్బంది ఈఎంటీ రాజేంద్రప్రసాద్, పైలట్ కుమారస్వామిలు తెలిపారు.

పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పోరాడిన ‘పెండెం’



నర్సంపేట: స్వాతంత్ర్య సమరయోధుడు, నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభివృద్ధి కోసం చివరి శ్వాసవరకు అహర్నిశలు పోరాడిన నాయకుడు పెండెం కట్టయ్యని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం కట్టయ్య 26వ వర్ధంతి పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టయ్య చిత్రపటానికి దొంతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, కాంగ్రెస్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ సాంబరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దుగ్గొండి: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



ఖానాపురంలో..

దుగ్గొండి: రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లోకి విడుదల చేయవద్దని ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంద శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ప్రతియేటా వానాకాలం, యాసంగి పంటలకు ప్రభుత్వం రైతు బంధు నిధులు విడుదల చేసి పంటల పెట్టుబడికి సహకారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోర్కటి రాజుకుమార్, మంద అనిల్, నల్లబెల్లి శోభన్, జన్ను ప్రశాంత్, అనిల్ పాల్గొన్నారు.

ఖానాపురం: మండలంలోని మంగళవారిపేటలో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ జాతీయ రహదారిపై దిష్టిబొమ్మతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వాద సభకు తరలిన గులాబీ తమ్ముళ్లు



వర్ధన్నపేట: వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీ, తదితరులు



పర్వతగిరి: ఏనుగల్ నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నేతలు

వర్ధన్నపేట: వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు శుక్రవారం పట్టణం నుంచి పలు వాహనాల్లో గులాబీ తమ్ముళ్లు తరలివెళ్తుండగా వారి వాహనాలకు ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ హన్మకొండలోని భట్టుపల్లిలో ఏర్పాటు చేయగా ప్రజలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా తరలి వస్తున్నారన్నారు. నాయకులు కమ్మగోని స్వామిరాయుడు, పులి శ్రీనివాస్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పర్వతగిరి: ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని ఏనుగల్, చింతనెక్కొండ, దౌలత్‌నగర్, పర్వతగిరి, కల్లెడ, తురకల సోమారం, అన్నారం షరీఫ్, జమాల్‌పురం, రావూరు, వడ్లకొండ, అనంతారం, గోపనపల్లి, కొంకపాక, శ్రీనగర్, చౌటపల్లి, ఏబీతండా తదితర గ్రామాల నుంచి కార్యకర్తలు, ప్రజలు, రైతులు తరలివెళ్లారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పర్వతగిరి: బూత్ స్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసే విధంగా పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బూరుగుమళ్ల, ముంజాల కుంటతండా, మూడెత్తులతండా, పర్వతగిరి, గోపనపల్లి గ్రామాల బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఓటరును కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, మూడెత్తుల తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకుబ్‌నాయక్, పర్వతగిరి టౌన్ అధ్యక్షుడు కుసుం రామచందర్, లింగారెడ్డి, సీనియర్ నాయకులు సునీల్‌రావు, మట్ట కుమార్‌స్వామి, భాస్కర్, కనకరాజు, పాల్గొన్నారు.

మోదీ ప్రకటనతో బీజేపీ నేతల సంబురాలు



సంబురాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

గీసుకొండ: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రధాని నరేంద్రమోదీ బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించాడంటూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం రాత్రి గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలోసంబురాలు జరుపుకున్నారు. బస్టాండ్ వద్ద బాణసంచాకాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారి కల్యాణి, డివిజన్ అధ్యక్షుడు గోదాసి అశ్విని, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, 15వ డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పలువురి పరామర్శ

నర్సంపేట: పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు బండారి కాశీనాథం సతీమణి రామనీయ గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. అలాగే పట్టణంలోని 1వ వార్డుకు చెందిన బుర్రి చంద్రమౌళి, 24వ వార్డుకు చెందిన పడిశాల సాంబయ్యలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, అధికార ప్రతినిధి ప్రకాశ్, తదితరులు ఉన్నారు.

పర్వతగిరి: మండలంలోని గోపనపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ముంజాల సంపత్‌గౌడ్ తల్లి కౌసల్య, నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, నర్సింగరావు, రవీందర్, రాజు, వీరస్వామి, రమేష్ పరామర్శించి సంతాపం తెలిపారు.

రాయపర్తి: మండలంలోని సూర్యతండాకు చెందిన మూనావత్ సోమ్లానాయక్, సీతారాంనాయక్ ఇటీవల మృతిచెందగా బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలను కలిసి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ అమ్మిమాంజ్య, ఎంపీటీసీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటకు చెందిన ఎం.రవికుమార్, మండలంలోని దస్రు తండాకు చెందిన దస్రు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం వారిని ఎమ్మెల్యే పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

ఆర్థికసాయం

నర్సంపేట రూరల్ : మండలంలోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన పెండ్యాల అనిల్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి రూ. 25వేల ఆర్థికసాయం అందించారు. మెపా రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్, బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మదన్‌కుమార్, మెపా వ్యవస్థాపక సభ్యులు రేగుల మొగిళి, మధుసూదన్, అశోక్, రాష్ట్ర కార్యదర్శి బైరబోయిన ఐలేష్, జిల్లా మాజీ అధ్యక్షుడు స్వామి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు సాంబరాజు, రాజు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంబురాలు



వర్ధన్నపేటలో బాణసంచా కాలుస్తూ సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

వర్ధన్నపేట : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వర్ధన్నపేట నుంచి కేఆర్ నాగరాజును అధిష్టానం అధికారికంగా ప్రకటించడంతో శుక్రవారం రాత్రి పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో పార్టీ కార్యకర్తలు, నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. రెండు దఫాలుగా కాంగ్రెస్ ఓడిపోవడంతో కాంగ్రెస్‌లో నిరుత్సాహం చోటుచేసుకుంది. అభ్యర్థుల ఎంపికలో సైతం కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో బలమైన అభ్యర్థి కేఆర్ నాగరాజును అధిష్టానం ప్రకటించడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పాటు రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో కమ్మగోని ప్రభాకర్ గౌడ్, సత్యనారాయణ, వెంకన్న, ఎండీ.అప్సర్, కుమారస్వామి, సుధీర్, రాంబాబు,మల్లికార్జున్, మంజూర్, శ్రీధర్, పాపారావు, జగన్ తదితరులు పాల్గొన్నారు.


మద్యం మత్తులో యువకుల హల్‌చల్

నర్సంపేట రూరల్ : మద్యం మత్తులో యువకులు మహిళపై దురుసుగా ప్రవర్తిస్తుండగా అడ్డు వచ్చిన వ్యక్తిపై దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటన నర్సంపేట పాకాల రోడ్డు సమీపంలోని సాయిబాబా గుడికి వెళ్లే గల్లీలో శుక్రవారం రాత్రి జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. నర్సంపేటకు చెందిన మాదాసి నవీన్ నర్సంపేట మున్సిపాలిటీలో పంపు ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. రాంనగర్‌కు చెందిన తన వదిన పరికి అనిత పాకాల రోడ్డు నుంచి సాయిబాబా గుడి వెళ్లే గల్లీలో నడుచుకుంటూ ఇంటికి వెళ్తోంది. ఈ క్రమంలో రాంనగర్‌కు చెందిన శెట్టి అఖిల్, అబిద్, అఘుష్ మద్యం సేవించి రోడ్డుపై హల్‌చల్ చేస్తున్నారు. ఆ మహిళను దుర్భాషలాడుతుండగా ఎందుకు అలా చేస్తున్నారని నవీన్ వారిని ప్రశ్నించాడు. ఆ ముగ్గురు వ్యక్తులు కొడవళ్లు, కత్తులతో అతడిపై దాడి చేసి గాయపరిచారు. వెంటనే బాధితుడు డయల్ 100కు కాల్‌చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా బాధితుడి ఫిర్యాదు చేసిన విషయం వాస్తవమేనని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



గాయపడిన నవీన్

బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మరు



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ధర్మారెడ్డి

సంగెం: బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలను యువకులు నమ్మే పరిస్థితుల్లో లేదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని జాటోత్‌తండాకు చెందిన బీజేపీ గ్రామ అధ్యక్షుడు జాటోత్ అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు రాజేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ వెంకన్న, జాటోత్ సుధాకర్, రాజ్‌కుమార్, వంశీ, ప్రవీణ్, నాగరాజు, వెంకటేష్, సాయికుమార్, రాకేష్, ఈరు, భిక్షపతి తదితరులు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చల్లా కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడిగితే తెలంగాణకు ఏమి చేశారో నిలదీయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ నాయకులు జాటోత్ రాజేష్, రామ్మూర్తి, లోకేష్ పాల్గొన్నారు.